W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

21-3-2026

వరంగల్







04



## ఈద్గాల్లో ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలి

పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని నగర పరిధిలోని ఈద్గాల్లో జరుగుతున్న ఏర్పాట్లను హన్మకొండ జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ శనివారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

03



# నిర్లక్ష్యం ప్రదర్శిస్తే వేటు తప్పదు

**తనిఖీలతో హడలెత్తించిన కలెక్టర్** | **ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆకస్మిక తనిఖీ**

వరంగల్ జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ డాక్టర్ సత్య శారద దేవి శుక్రవారం పర్వతగిరి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఓపి రిజిస్టర్, అటెండెన్స్ రిజిస్టర్, ఔషధ స్టోరేజ్ , ఆరోగ్య కేంద్ర పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రధానంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విధులను ఎవరు నిర్లక్ష్యం చేయరాదని సూచించారు.

మహా, వరంగల్ బ్యూరో

## మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలే లక్ష్యం

భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ -- 2026 కార్యక్రమంలో భాగంగా గిర్మాజిపేట మండల కార్యశాలలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొని కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు.

02



## బడ్జెట్‌పై మాజీ ఎమ్మెల్యే నన్నపునేని ఫైర్

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ఓ అంకెల గారడీ అని ఇందులో వరంగల్ కు మొండి చెయ్యి చూపారని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో హామీ ఇచ్చిన 6 గ్యారంటీలను తుంగలో తొక్కి ఈ బడ్జెట్లో వాటికి పాడె కట్టారని ధ్వజమెత్తారు. వరంగల్ జిల్లాకు తీవ్ర అన్యాయం చేస్తూ ఈ లొట్టపీసు బడ్జెట్‌లో ఎంజిఎం ఉసెత్తని బడ్జెట్. సూపర్ స్పెషలిటీ హాస్పిటల్‌కు రూపాయి కేటాయించలేదని అంకెల ఆర్భాటాలు... కేటాయింపుల ప్రగల్భాలే తప్ప ఒరిగేందేమీ లేదు.

06



# మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలే లక్ష్యం

## బూత్ స్థాయి కార్యకర్తలే పార్టీకి బలమైన పునాది

## బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు





**మహా వరంగల్ బ్యూరో:** భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ -- 2026 కార్యక్రమంలో భాగంగా గిర్మాజిపేట మండల కార్యశాలలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొని కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బూత్ స్థాయి కార్యకర్తలే పార్టీకి బలమైన పునాది అని పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతి బూత్‌లో సమన్వయంతో పనిచేసి, ఓటర్లతో నిరంతర సంబంధాలు పెంపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ చేర్చే బాధ్యత ప్రతి కార్యకర్త పై ఉందని తెలిపారు.వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి భారతీయ జనతా పార్టీకి అత్యధిక సంఖ్యలో కార్పొరేటర్లు గెలిచేలా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి, అందుకు అనుగుణంగా బూత్ కమిటీలను మరింత బలోపేతం చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రతి కార్యకర్త ఎన్నికలను లక్ష్యంగా పెట్టుకుని క్రమబద్ధంగా పనిచేస్తే, విజయం సాధించడం ఖాయం అని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా , కార్యక్రమ కన్వీనర్ కందిమల్ల మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు గడల కుమార్, జిల్లా కార్యదర్శి కూచిన క్రాంతి, మండల అధ్యక్షులు సీత నాగరాజు తో పాటు జిల్లా, మండల స్థాయి పార్టీ నాయకులు, పదాధికారులు, బూత్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రంజాన్ తోఫా దుస్తుల పంపిణీ కార్యక్రమం

**మహా వరంగల్ బ్యూరో:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఖిల వరంగల్ లో బిజెపి ఉపాధ్యక్షులు కందిమల్ల మహేష్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది ముస్లిం సోదరీమణులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు హాజరై లబ్ధిదారులకు దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ, రంజాన్ పండుగ సౌభ్రాతృత్వానికి, ప్రేమకు ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు సఖ్యతతో, ఐక్యంగా జీవించడం ఎంతో ముఖ్యమని అన్నారు. పేద మరియు అవసరమైన వారికి సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని సూచించారు. ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి జీవితాల్లో సుఖశాంతులు నెలకొనాలని ఆకాంక్షించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను మరింత బలపరుస్తాయని ముఖ్యంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు మహేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తాళ్ల పెల్లి అర్జున్, జిల్లా కౌన్సిల్ నెంబర్ చంద్రమోహన్, జిల్లా మీడియా కన్వీనర్ అంకాల జనార్ధన్, సీనియర్ నాయకులుగోళ్ళ రాజ్ కుమార్, ఎస్ రెడ్డి రంజిత్, బక్కి రంజిత్, వేల్పుల నందు, జమీల్, సలీం, కార్తీక్, స్వర్ణజ, రాజేశ్వరీ, రిజ్వానా, సోఫియా స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు, ముస్లింలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నిర్లక్ష్యం ప్రదర్శిస్తే వేటు తప్పదు



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ డాక్టర్ సత్య శారద దేవి శుక్రవారం పర్వతగిరి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఓపి రిజిస్టర్, అటెండెన్స్ రిజిస్టర్, ఔషధ స్టోరేజ్ , ఆరోగ్య కేంద్ర పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రధానంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విధులను ఎవరు నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. ముఖ్యంగా వివాహ వయసు పై ప్రజలలో అవగాహన కల్పించి బాల్య వివాహాలను నిరోధించాలని సూచించారు. అలాగే శిథిలావస్థలో ఉన్న కొన్ని భవనాలను తొలగించడానికి అనుమతి తీసుకొని వెంటనే వాటిని తొలగించాలని , గ్రామ సచివాలయం సిబ్బంది ద్వారా పరిసరాలను శుభ్రం చేయించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు త్వరలోనే పనులు పూర్తి చేస్తామని ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాలను సమయానుకూలంగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చిదురు శంకర్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ రాజ్, డాక్టర్ మౌనిక, రెవిన్యూ సిబ్బంది, పంచాయతీరాజ్ సిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.







## మొక్కజొన్నను ప్రభుత్వ ధరతో కొనుగోలు చేయాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లాలోని నర్సంపేట మార్కెట్ యార్డ్ లో తెలంగాణ మార్క్‌ఫెడ్ నర్సంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు పండించిన మొక్కజొన్నకు సరైన ధర లభించేలా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను విక్రయించుకునేలా అన్ని సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించడంతో పాటు తేమ శాతం, నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. మొక్కజొన్నలో తేమ శాతం (మాయిశ్చర్) 14 శాతానికి మించకుండా ఉండాలని తెలిపారు. క్వింటాల్‌కు రూ. 2400 ధర ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులు మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని సూచించారు. రైతులకు సమయానికి చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మార్కెట్ యార్డ్ లో తాగునీరు, విశ్రాంతి సదుపాయాలు, షెడ్లు వంటి మౌలిక వసతులు కల్పించి రైతులకు అనుకూల వాతావరణం ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, డిసిఓ నీరజ, డిఎం మార్క్ ఫెడ్ రంజిత్ రెడ్డి, ఆర్డీఓ ఉమారాణి, తహసీల్దార్ రవిచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# మహిళా శిశు సంక్షేమ పథకాలను అమలు చేయాలి

**మహా వరంగల్ బ్యూరో:** హనుమకొండ జిల్లాలో మహిళా శిశు, దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ పథకాలు, కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో మహిళా శిశు సంక్షేమ శాఖ అభివృద్ధి, వివిధ కార్యక్రమాల అమలు తీరుపై ఆ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.జిల్లాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలు, చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, అక్షయ పాత్ర భోజనం, పోషణ్ అభియాన్, పౌష్టిక ఆహారం, భేటీ బచావో.. భేటీ పడావో, అభివృద్ధి పనులు, తదితర అంశాలను ఇంఛార్జి జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, ఆయా విభాగాల అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ లోప పోషణ ఉన్న సామ్, మామ్ చిన్నారుల పట్ల ఆరోగ్యవంతంగా, బరువు పెరిగేవిధంగా మహిళా శిశు సంక్షేమ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల భవనాలు ఎక్కడైనా బాగాలేకపోతే స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లోకి మార్చేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. జిల్లాలో బాల్యవివాహాలను అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. బాలలకు సంబంధించి ఫిర్యాదుల కోసం ఉన్న చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 గురించి విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. బాల్య వివాహాల నిలుపుదల, నిర్మూలన పై ఈ నెల 26 న పంచాయతీ కార్యదర్శుల తో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బాలల పరిరక్షణ విభాగం అధికారులు హాజరై బాల్య వివాహాల నిర్మూలనకు అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా సఖీ కేంద్రం సేవలను గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.భేటీ బచావో భేటి పడావో కార్యక్రమానికి సంబంధించి కార్యాచరణను సిద్ధం చేయాలని సూచించారు. దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో సీడీపీవోలు స్వరూప, ఉమా, ఎక్స్టెన్షన్ ఆఫీసర్ సింధురాణి, ఇంచార్జి డీసీపీవో ప్రవీణ్ కుమార్, ఎఫ్ఆర్ వో రవికృష్ణ, సఖీ కేంద్రం అడ్మిన్ హైమావతి, శిశు గృహ మేనేజర్ మాధవి, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ భాస్కర్, డీహెచ్ డబ్ల్యూ కో ఆర్డినేటర్ కళ్యాణి, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.



# ఈద్గాల్లో ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలి

## ఏర్పాట్లను పరిశీలించిన హన్మకొండ జిల్లా కలెక్టర్



**మహా వరంగల్ బ్యూరో:** పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని నగర పరిధిలోని ఈద్గా ల్లో జరుగుతున్న ఏర్పాట్లను హన్మకొండ జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ శనివారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నగరంలోని ఎల్బీ నగర్, మాట్వాడ, బొక్కలగడ్డ ప్రాంతాల్లో ఉన్న ఈద్గాలను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్, అక్కడ కొనసాగుతున్న శానిటేషన్, తాగునీరు, లైటింగ్, పార్కింగ్ తదితర ఏర్పాట్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముస్లిం సోదరులు రంజాన్ సందర్భంగా ప్రార్థనలు ప్రశాంతంగా నిర్వహించుకునేలా అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈద్గాల్లో పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ, చెత్త తొలగింపు, శుభ్రపరిచే పనులను నిరంతరం కొనసాగించాలని సూచించారు. శానిటేషన్ తో కలిసి ఇంజనీరింగ్ విభాగాలు సమన్వయంతో పని చేసి, ఎలాంటి లోపాలు లేకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. స్థానిక మత పెద్దలతో మాట్లాడి వారి సూచనలను పరిగణనలోకి తీసుకుని అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, షామియానా, టెంట్లు, మంచినీళ్లు, సౌండ్ సిస్టం తదితర అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సి.ఎం.హెచ్.ఓ డా. రాజారెడ్డి,ఈఈ లు రవి కుమార్, సంతోష్ బాబు, డీఈలు, ఏఈలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ విఫలం

## అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన బిజెపి శ్రేణులు

**మహా వరంగల్ బ్యూరో:** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ వైఫల్యాలను పూర్తిస్థాయిలో ఎండగట్టేందుకు వరంగల్ జిల్లా బిజెపి శ్రేణులు దూకుడు పెంచారు. ఇందులో భాగంగా రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ సమస్యలు, డి.ఏ. బకాయిల చెల్లింపులో జరుగుతున్న ఆలస్యం, భూ భారతి సమస్యలు, ఇతర స్థానిక ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి శ్రేణులు, రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ముఖ్యంగా రిటైర్డ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పెన్షన్ సమస్యలు, డి.ఏ. బకాయిల చెల్లింపులో నిర్లక్ష్యం ప్రభుత్వ వైఖరిని స్పష్టంగా చూపిస్తున్నాయని అన్నారు. అలాగే భూ భారతి సమస్యల కారణంగా రైతులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి బిజెపి ఎప్పటికీ కట్టుబడి ఉంటుందని, అవసరమైతే మరింత ఉద్ధృతంగా ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాం నాయక్ , మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, కొండేటి శ్రీధర్, రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ



సతీష్, రత్నం సతీష్ షా,సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, బైరి మురళీకృష్ణ, పెద్ది మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, ఉపాధ్యక్షులు గడ్డల కుమార్, కందిమల్ల మహేష్, బైరి నాగరాజు, మీడియా కార్యదర్శి అంకాల జనార్ధన్, ఐటీ కన్వీనర్ ఆడేపు వెంకట్ , నాయకులు గాడిపల్లి రాజేశ్వర్ రావు, ఎర్కుల రఘునారెడ్డి,

మాచర్ల దీనదయాల్, కూచన క్రాంతి, సంగని జగదీశ్వర్, చింతం రాజు, మండల అధ్యక్షులు ఎండీ రఫీ, బోరిగం నాగరాజు, విప్ప సుధాకర్, మరియు వంఛనిగిరి రాజ్ కుమార్, బోడకుంట్ల శివకుమార్, కందుకూరి విజయ్ తో పాటు జిల్లా నాయకులు, పదాధికారులు, అన్ని మోర్చాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**మహా వరంగల్ బ్యూరో:** రంజాన్ పవిత్ర మాసం లో ఎంతో నిష్ఠతో... భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు జరుపుకొనే పవిత్ర పండుగ రంజాన్ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుభాకాంక్షలు తెలిపారు. అల్లాహ్ దీవెనలతో జిల్లా ప్రజలకు సుఖ, సంతోషాలు, సకల శుభాలు కలగాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని కలెక్టర్ పేర్కొన్నారు. నెల రోజుల పాటు కఠోర దీక్షతో నిష్ఠగా అల్లాను ఆరాధిస్తూ అత్యంత క్రమ శిక్షణతో కూడిన ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని గుర్తు చేశారు. అల్లా కరుణ, దయ, కృపతో ముస్లిం సోదర, సోదరీమణులు రక్షణ పొందాలని, కుటుంబ సభ్యుల నడుమ ఆనందాలతో రంజాన్ పర్వదినాన్ని జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ వేళ అందరూ సోదరభావంతో మెలగాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతూ శుక్రవారం కలెక్టర్ ఓ ప్రకటన విడుదల చేశారు.



# నూతన బస్టాండ్ నిర్మాణ పనుల పరిశీలన

## డిసిసి అధ్యక్షులు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ పాత బస్టాండ్‌ను కూల్చివేసి, స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ లో భాగంగా నూతన బస్టాండ్ నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మాణంలో భాగంగా పునాది పనులు పూర్తి చేసుకుని, ప్రస్తుతం పిల్లర్లు స్లాబ్ పనులు వేగంగా జరుగుతున్న నిర్మాణ పనులను వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి శుక్రవారం కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, సంబంధిత అధికారులతో కలిసి పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ నిర్మాణానికి సుమారు రూ.75 కోట్ల తో, 2 ఎకరాల 32 గుంటల విస్తీర్ణంలో 5 అంతస్తుల జి ప్లస్ ఫోర్ అత్యాధునిక భవనంగా ఒకేసారి 32 బస్సులు నిలబడేలా ప్లాట్‌ఫాంల ఏర్పాటు మరియు షాపింగ్ జోన్లు, పార్కింగ్ సెల్లార్‌లు, ప్రయాణికుల కోసం ఏసీ వెయిటింగ్ హాల్స్ నిర్మాణంలో ఎక్కడా రాజీ పడకుండా నాణ్యతా ప్రమాణాలను పాటించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నిర్ణీత సమయంలోగా పనులు పూర్తి చేసి, వరంగల్ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. వరంగల్‌ను ఐటీ హబ్‌గా మార్చే దిశలో ఈ ఆధునిక బస్టాండ్ ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

# విద్యాసంస్థల సమీపంలో గుట్కా పొగాకు విక్రయిస్తే కఠిన చర్యలు

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా గీసుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత గుట్కా పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్న వారి పై గీసుగొండ పోలీసులు కొరడా ఝులిపించారు. ఈ సందర్భంగా నియమ నిబంధనలు ఉల్లంఘిస్తూ నిషేధిత గుట్కా పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్న నలుగురి పై కేసులు నమోదు చేశారు. నేరస్తుల వివరాలు.. బోయిని రాజేష్ కుమార్ తండ్రి పేరు యాకూబ్, వయస్సు 30 సంవత్సరాలు, కులం: పద్మశాలి, వృత్తి: హావేలీ కేఫ్ కిరణం షాప్ వ్యాపారం నివాసం ఊకల్ గ్రామం, గీసుగొండ మండలం ఎలసరపు రజినీకాంత్ తండ్రి పేరు మొగిలి, వయస్సు: 50 సంవత్సరాలు, కులం పద్మశాలి, వృత్తి వ్యాపారం రజనీకాంత్ కిరణం దుకాణం నివాసం ఊకల్ గ్రామం గీసుగొండ మండలం పాలబోయిన సుమంత్ తండ్రి పేరు మోహన్ , వయస్సు 26 సంవత్సరాలు, కులం ముధీరాజ్ , వృత్తి పాన్ షాప్ నివాసం ధర్మారం పార్వతి ప్రణయ్ తండ్రి పేరు కుమారస్వామి , వయస్సు 28 సంవత్సరాలు, కులం మున్నూరు కాపు ,వృత్తి కార్తికేయ కిరాణం నివాసం ధర్మారం గా పోలీసులు వెల్లడించారు. గీసుగొండ మండలానికి చెందిన పై వ్యక్తులు పొగాకు ఉత్పత్తులు, ప్రభుత్వ నిషేధిత గుట్కా ఉత్పత్తులు నియమ-నిబంధనలను ఉల్లంఘించి విద్యా



సంస్థలకు దగ్గరలో విక్రయిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు పై వ్యక్తుల వ్యాపార సముదాయాల వద్దకు వెళ్లి పంచుల సమక్షంలో వారి వద్ద పొగాకు ఉత్పత్తులు, ప్రభుత్వ నిషేధిత గుట్కాలు సీజ్ చేసి వారిపై కేసులు మోదు చేయడం జరిగిందని గీసుగొండ సి ఐ డి. విశ్వేశ్వర్ ఓ ప్రకటనలో తెలిపారు.

# విద్యాసంస్థల సమీపంలో గుట్కా పొగాకు నిషేధం

**విక్రయిస్తున్న దుకాణాల పై పోలీసుల ఉక్కు పాదం**

**మడికొండ, హసన్పర్తి పరిధిలో కేసులు నమోదు**



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వుల మేరకు నగరంలోని విద్యాసంస్థల సమీపంలో గుట్కా సిగరెట్లు ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం 2003లోని సెక్షన్ 6(ఎ) ప్రకారం, ఏదైనా విద్యా సంస్థకు 100 గజాల (91 మీటర్ల) పరిధిలో సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తుల అమ్మకం నిషేధించబడింది. ఈ చట్టం విద్యార్థులను పొగాకు వినియోగం నుండి రక్షించడమే లక్ష్యంగా పెట్టుకుంది. పాఠశాలల సమీపంలో తప్పనిసరిగా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని నిర్దేశిస్తూ ఈ నిబంధనలు పాటించని హసన్పర్తి, మడికొండ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న షాపుల పై పోలీసులు కేసులు నమోదు చేసి నిషేధిత సిగరెట్ గుట్కా పోగాకు ఉత్పత్తులను సీజ్ చేశారు. ఈ దాడుల్లో ఇన్స్పెక్టర్లు చేరాలు, పి కిషన్ తో పాటు ఎస్సైలు దేవేందర్ రాజా బాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# బడ్జెట్ పై మాజీ ఎమ్మెల్యే నన్నపునేని ఫైర్

- తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ఓ అంకెల గారడి
- బడ్జెట్ లో వరంగల్‌కు మొండి చేయి
- మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**మహా వరంగల్ బ్యూరో:** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ఓ అంకెల గారడీ అని ఇందులో వరంగల్ కు మొండి చెయ్యి చూపారని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో హామీ ఇచ్చిన
6 గ్యారంటీలను తుంగలో తొక్కి ఈ బడ్జెట్లో వాటికి పాడె కట్టారని ధ్వజమెత్తారు. వరంగల్ జిల్లాకు తీవ్ర అన్యాయం చేస్తూ ఈ లొట్టపీసు బడ్జెట్ లో ఎంజిఎం ఉసెత్తని బడ్జెట్. సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ కు రూపాయి కేటాయించలేదని అంకెల ఆర్భాటాలు... కేటాయింపుల ప్రగల్భాలే తప్ప ఒరిగేందేమీ లేదు. వరంగల్ ను రెండవ రాజధాని చేస్తాం అని గొప్పలు చెప్పడం తప్ప ఆచరణలో శూన్యం కేంద్రంనిధుల పై ఆధారపడటం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని ఆదాయాన్ని పండబెట్టి... అప్పుల కోసం అర్రుల చాచే బడ్జెట్ ఇది రాష్ట్రం పై మరో రూ. లక్ష కోట్లు అదనంగా అప్పు భారం మోపేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సిద్ధమవ్వడం సిగ్గు చేటు అని అన్నారు. వరంగల్ ఎయిర్ పోర్ట్, టెక్స్ టైల్ పార్క్, హైవే రోడ్ల ఊసే లేదని రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించడంలో హ్యాట్రిక్ ('మూడో బడ్జెట్ ఇది) కొట్టిన కాంగ్రెస్ రైతు భరోసా పైసలు రెండు విడతలు ఎగ్గొట్టినట్లేనా? రూపాయ బిళ్ల కూడా ఇవ్వకుండా కౌలు రైతులు, వ్యవసాయ కూలీల నోట్లో మళ్లీ మట్టి కొట్టారు వృద్ధుల నోట్లో మట్టి కొట్టారు...రూ.4 వేల పెన్షన్ పెంపు ఊసే లేదు నిరుద్యోగులున్నారనే సోయే లేదు.. బడ్జెట్ లో నిరుద్యోగ భృతి అంశమే లేదని ఆరోగ్యశ్రీకి బడ్జెట్ కేటాయింపుల కంటే గత బకాయిలే ఎక్కువ విద్యకు 16 శాతం నిధులు కేటాయించాలని విద్యాశాఖ కమిషన్ ప్రతిపాదిస్తే...8 శాతానికే పరిమితం దేవాదాయ శాఖకు గత బడ్జెట్లో రూ.190 కోట్లు కేటాయిస్తే...





ఈసారి కేటాయింపుల ప్రస్తావనే లేదు 56 శాతం బీసీ జనాభాకు 4 శాతం కేటాయింపులా?... ఎస్సీ, ఎస్టీలకు సైతం బడ్జెట్ కేటాయింపుల్లో అన్యాయం చేశారు మైనారిటీలకు గతేడాదికంటే ఎక్కువ నిధులు కేటాయించడం విడ్డూరం రూ.లక్షల కోట్ల పెట్టబడులు తెచ్చామని ఆర్థిక మంత్రి చెప్పడం సిగ్గు చేటు దావోస్, గ్లోబల్ సమ్మిట్ పేరుతో వచ్చిన పెట్టుబడుల వివరాలు వెల్లడించే దమ్ముందా? రెండేళ్లలో దిగిపోయే ప్రభుత్వమే కదా?...అని ఇష్టారాజ్యంగా అప్పులు చేసేందుకు సిద్ధమయ్యారని నరేందర్ ఓ ప్రకటనలో మండిపడ్డారు.

# జిల్లా కలెక్టరేట్‌లో ప్రపంచ పిచ్చుకల దినోత్సవం

**మహా వరంగల్ బ్యూరో:** ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో ప్రపంచ పిచ్చుకల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పిచ్చుకల సంరక్షణ పై రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిచ్చుకలు పర్యావరణ సమతుల్యతకు సూచికలని, అవి జీవించాలంటే సహజ వాతావరణాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని తెలిపారు. పట్టణీకరణ, కాలుష్యం కారణంగా పిచ్చుకల సంఖ్య తగ్గిపోతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి చెట్లను సంరక్షించాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రకృతి ఒడిలోకి వివిధ రకాల పిచ్చుకలను విడుదల చేసి పక్షులకు స్వేచ్ఛను ప్రసాదించారు. జిల్లా అటవీ అధికారి అనుజ్ అగర్వాల్ మాట్లాడుతూ, ఒకప్పుడు పిచ్చుకలు విస్తృతంగా కనిపించేవని, ప్రస్తుతం వాటి సంఖ్య తగ్గిపోవడం ఆందోళనకరమని అన్నారు. పిచ్చుకలు నివసించే ప్రాంతాలు కాలుష్యం తక్కువగా ఉన్నవని సూచిస్తూ, వాటి సంరక్షణ కోసం ఇళ్ల వద్ద నీటి పాత్రలు, గూళ్లు ఏర్పాటు చేయాలని ప్రజలకు



సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, జిల్లా అటవీ అధికారి అనుజ్



అగర్వాల్, జడ్పీ సీఈవో రామిరెడ్డి, అడిషనల్ డీసీపీ (ట్రాఫిక్) ప్రభాకర్ తదితర అధికారులు పాల్గొన్నారు.